ఐజేయు సంఘ నాయకుల ఆధ్వర్యంలో
ఘనంగా రాంనారాయణ జన్మదిన వేడుకలు

(ఖమ్మం-విజయం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టు సంఘ నిర్మాతల్లో రామ్ నారాయణ ప్రముఖులని టియుడబ్ల్యూజే ఐ జే యు నాయకులు పేర్కొన్నారు.ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐజేయు కేంద్ర కమిటీ సభ్యులు కట్టెకోల రామనారాయణ 60వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ సంఘ జిల్లా నగర కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభ బుధవారం జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు వనం

వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు రాం నారాయణను శాలువాలు ,గజమాలతో జర్నలిస్టు సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకటరావు ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు , నగర అధ్యక్షులు మైస పాపారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్ సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకటరావు తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు సంఘాన్ని బలోపేతం చేయడంలో రామ్ నారాయణ చేసిన కృషి మరువలేనిది అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత టి యు డబ్ల్యూ జే ఐ జేయు సంఘ నిర్మాణం ఈ ప్రాంతంలో అనేక సవాళ్లను ఎదుర్కొందని వారు పేర్కొన్నారు అటువంటి సందర్భంలో రామ్ నారాయణ తన నాయకత్వ సామర్థ్యాన్ని ఉపయోగించి సంఘాన్ని ఐక్యంగా ఉంచటంతో పాటు ఉమ్మడి జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాన్ని తిరుగులేని శక్తిగా నిలిపారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యతో పాటు ఇతర సమస్యలన్నింటినీ పరిష్కరించుకునే విధంగా పోరాటాలు చేస్తామని నాయకులు రామ్ నారాయణకు మాట ఇచ్చారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

ఆత్మీయ మిత్రులే నా విలువైన సంపద : రాం నారాయణ.

సన్మాన గ్రహీత రాం నారాయణ మాట్లాడుతూ తన 60 ఏళ్ల జీవితంలో తనను ఆదరించే అభిమానించే ఆత్మీయ బంధువులను పెద్ద ఎత్తున పొందడమే తాను సంపాదించిన విలువైన సంపద అన్నారు. అనుకూలవతి అయిన సతీమణి తో పాటుగా తనను ఎంతగానో ప్రేమించే అభిమానించే సంతానం , కుటుంబ సభ్యులు ఉండటం తన అదృష్టం అన్నారు.
అదేవిధంగా తన తోటి జర్నలిస్టులు రాజకీయ నాయకులు తనను ఆదరించిన తీరు ఆజన్మాంతం రుణపడి ఉండే అంత గొప్పది అన్నారు. తాను ఇటీవల అనారోగ్యానికి గురైనప్పుడు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో సహా జర్నలిస్టు నాయకులు జర్నలిస్టులు ఇతర రాజకీయ నాయకులు చూపిన ఆదరణ ప్రేమ ఎన్నటికీ మరువలేనిది అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా తనను దీవించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉషోదయం శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యోగి నాటి మాధవరావు, కోశాధికారి శివానంద, సామినేని మురారి , జనార్ధన చారి, ఏలూరి వేణుగోపాల్ ,నామా పురుషోత్తం, మేడి రమేష్ , కే చిన్న నరసయ్య,ఆలస్యం అప్పారావు విజయ్, సుధాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

● **సుడిగాలి పర్యటన చేసిన ఎమ్.ఎల్.ఎ మెచ్చా**

అశ్వారావుపేట అక్టోబరు 26(విజయం న్యూస్): సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం అన్నారు ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వర రావు. బుధవారం నాడు మండలంలొ సుడిగాలి పర్యటన చేసి,పలు సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి హామినిచ్చారు.అదే విధంగా పలువురుని పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.తొలుత అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో ఆసుపాక గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు వారి పోడు భూమి సమస్య పరిష్కారం చెయ్యాలని ,30 సం.గా సాగు చేసుకుంటున్నారు.గత 6 సంవత్సరాల క్రితం అట్టి పోడు భూమిలోకి ఫారెస్ట్ అధికారులు వచ్చి గిరిజనులు సాగు చేసుకునే భూమి నుంచి కొంత బాగం అడగగా వారు స్వచందంగా కొంత భూమిని ఇచ్చారని,. 2022 మార్చ్ వరుకు సాగు చేసుకున్నామని, అయితే ఏప్రిల్ ,మే నెలలో గ్రామంలో ఎవరు లేని సమయంలో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ తవ్వి ఈ ఏడాది సాగు చెయ్యకుండా అడ్డుకున్నారని,వారు ఆరోపించారు..ట్రెంచ్ కొట్టడం వల్ల వాటిని సర్వే కూడా చెయ్యని పరిస్థితి ఉందని,తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని సమర్పించారు. దీనితో స్పందించిన ఎమ్.ఎల్.ఎ ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తానని హామి నిచ్చారు అదేవిధంగా కన్నాయిగుడెం, కావడిగుండ్ల, గాండ్లగూడెం,అనంతరం, పండువారిగుడెం గ్రామాలకు చెందిన గ్రామస్థులు ఎన్నో ఎండ్లు గా సాగు చేస్తున్న భూములకు కొత్త పాస్ పుస్తకాలు లేకపోవడం అలాగే ఆ భూములు రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల్లో కలిసి ఉండటం వళ్ళ ఈ సమస్యను పరిష్కరించి కొత్త పాస్ పుస్తకాలు ఇప్పించాలని వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహశీల్దారు తో అలాగే రేంజర్ ని క్యాంపు కార్యాలయానికి పిలిపించి దీనిని సర్వే చెయ్యాలని ఉన్నత అధికారులతో మాట్లాడి కొత్త పాస్ పుస్తకాలు ఏర్పాటు చేయాలని అదేశించారు..అనంతరం గుమ్మడివల్లి గ్రామం లో సాయిల కొమరయ్య కుమార్తె ఒణిల వేడుకలో స్థానిక నాయకులతో కలిస పాల్గొన్నారు. తదనంతరంటి.అర్.ఎస్. పార్టీ నాయకులు చిమడబోయిన శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు..
నారాయణపురం గ్రామంలో లక్ష్మి నరసయ్య ఇటీవలే చికిత్స చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. జెడ్పీటీసీ చిన్నంశెట్టి వర లక్ష్మి మామ ఇటీవలే స్వర్గస్థులు అవ్వడంతో

ఈరోజు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కూకటి వెంకన్న ఇటీవలే స్వర్గస్థులు అవ్వడంతో ఈరోజు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఉసుర్లగూడెం గ్రామంలో ఉప్పల కోటేశ్వరరావు పాము కాటుకి గురై మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మోహన్ రెడ్డి,కాసాని చంద్ర మోహన్,నిర్మల పుల్లారావు,సర్పంచ్ నారం శేఖర్,నులకాని శ్రీనివాస్ రావు, బిర్రం వెంకటేశ్వరరావు,వెంకట నరసింహం,కలపాలి శ్రీను, మోటురి మోహన్,సంపూర్ణ,ఆకుల శ్రీను, చిమిడిబోయిన పెద్ద వెంకటే శ్వరరావు,శ్రీనివాస్, సాయిల సత్యం, శ్రీను, కృష్ణార్జున రావు, బాబు, ప్రవీణ్, గిరి,శేకర్,గోపాల్, ముత్యాల రావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి కేసిఆర్ భయం పట్టుకుంది

ప్రగతికే ప్రజలు పట్టం కట్టాలి: మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్): రాజకీయ ప్రయోజనాల కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మునుగోడుకు ఉప ఎన్నిక తీసుకొచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మునుగోడులో బీజేపీ గెలవదు అని తేల్చిచెప్పారు. కేంద్రంలో మోదీ ఇమేజ్ కూడా రోజురోజుకు తగ్గుతుందన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మంత్రి పువ్వాడ సారథ్యంలో తెరాస పార్టీలో చేరారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలతో మంత్రి సమావేశమయ్యారు. తెలంగాణకు కేసీఆర్‌ను పరిమితం చేసేలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పక్క రాష్ట్రాల రైతులు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతున్నారు అని గుజరాత్‌లో మోటార్లకు మీటర్లు పెట్టారని గత ప్రభుత్వాలు మునుగోడు ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం చూపలేదని ఆరేండ్లలో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌కు చెక్ పెట్టిందన్నారు.
నల్గొండ కాంగ్రెస్ నేతలు ఎదిగారు తప్ప అక్కడి సమస్యలు మాత్రం తీర్చలేదని వ్యక్తుల ప్రాబల్యంతోనే గత ఉప ఎన్నికల్లో గెలిచారు తప్ప బీజేపీతో కాదన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బకొట్టి ఆ స్థానంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది అని ఒక పార్టీలో ఉండి ఇంకో పార్టీతో టచ్‌లో ఉన్నానని చెప్పటం దిగజారుడుతనమని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిప్పులు చెరిగారు.

ఒక వ్యక్తిని కొనటానికి మోదీ రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ వచ్చిన తర్వాత రాజగోపాల్ రెడ్డి బలమైన అభ్యర్థినని ప్రజల్లో మాత్రం బలహీన అభ్యర్థి అని విమర్శించారు. మునుగోడులో ఉన్న సమస్యలు తీర్చింది కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డికి అవగాహన లేక మాట్లాడుతున్నాడు అని ఎవరైనా పార్టీలో చేరతామని వస్తే ఆహ్వానించాల్సిందే అని చెప్పారు. దేశంలో మనువాదం తీసుకొచ్చి ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ యత్నిస్తుందన్నారు.

వేంసూరు, సత్తుపల్లి పోలీస్ స్టేషన్లు, ఏసీపీ కార్యాలయాన్ని
సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్): చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్ గ్యాంగ్ లపై దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీసు అధికారలకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల తనిఖీలో భాగంగా బుధవారం వేంసూరు,సత్తుపల్లి, పోలీస్ స్టేషన్లు, కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. నమోదైన ప్రతి కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తప్పనిసరిగా ఉండాలని, అందుబాటులోకి వచ్చిన సరికొత్త వెర్షన్ సీసీటీఎన్ఎస్ 2.0 సద్వినియోగం దర్యాప్తు



అధికారి చేసుకొవాలని సూచించారు.
తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడే క్రిమినల్స్ పై పిడీ యాక్ట్ నమోదు చేసి

నిందుతులకు శిక్ష పడేలా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.
సరిహద్దులో పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి తీవ్రమైన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పకడ్బందీగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా ప్రజలలో పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. సమర్థవంతమైన పనితీరుతో పెండింగ్ కేసులు తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు.పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రేవ్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిందుతులకు శిక్షలు పడేలా పకడ్బంది చార్జ్ షీట్ తో ముందుకు కొనసాగలని సూచించారు.

పోలీస్ స్టేషన్లలో ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్, ఆన్లైన్ లో నమోదు చేయడంతో పాటు పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, పెట్రో కార్స్, కోర్టు డ్యూటీ ,సెక్షన్ ఇన్చార్జ్ లపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ పర్యవేక్షణ నిరంతరం వుండాలని అన్నారు. పెండింగ్ లో వున్న కేసులు, కేసుల డిస్పోజల్స్, కన్వెక్షన్ కు సంబంధించిన అంశలపై అధికారులతో చర్చించారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

◆ **వృధాగా పోయిన నీరు**

ఏన్కూరు, అక్టోబర్ 26(విజయం న్యూస్): మండల కేంద్రమైన ఏన్కూరు ఎన్ఎస్పి కాలువ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయి నీరు వృధాగా పోయాయి. బుధవారం మధ్యాహ్నం నుంచి పైప్ లైన్ లీకేజీ అయి నీరు పెద్ద ఎత్తున వృధాగా పోయాయి. అయితే ఇది వాటర్ ఫౌంటెన్ లాగా కనిపించడంతో స్థానికులు ఆసక్తిగా చూశారు. అధికారులకు సమాచారం అందించారు.

దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌ని కలిసి వినతపత్రం అందించిన మద్దిశెట్టి

◆ **హిందూ పూజారుల సమస్యలు పరిష్కరించాలి,పేద బ్రాహ్మణులను ఆదుకోవాలిని డిమాండ్.**

సత్తుపల్లి అక్టోబర్ 26(విజయం న్యూస్): దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కృష్ణవేణి ని హైదరాబాద్ లో కలిసి హిందూ పూజారుల సమస్యలు పరిష్కరించాలని,భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పరిశీలించి స్పందించి న సహాయ కమిషనర్, సంబంధిత అధికారులకు లేఖ రాస్తానని, పూజారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.భారతీయ సర్వసమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు సహాయ కమిషనర్‌తో ఇంకొన్ని సమస్యలను ఆమే దృష్టికి

తీసుకెళ్లారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన పూజరుల గుడిలను పరిశీలిం చాలని,నిర్మాణ దశలో ఉన్న గుడులను నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని, దూప దీప నైవేద్యం పథకం కింద గిరిజన పూజారులకు కూడా నెలసరి వేతనం మంజూరు చేయాలని కోరడం జరిగింది. త్వరలో వచ్చి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎండి.ఫయాజ్, లకావత్ లలిత,దారవత్ లక్ష్మి,దారవత్ శారద, బొర్రా రామలక్ష్మి,బొర్రా నాగమణి,బానోత్ జ్యోతి,వజ్జా సీత, మాలోత్ మాంగిని, గుగులొత్ బీక్కి, సరోజినీ, పద్మ, సాయి,వట్టం మానస, వట్టం వినోద తదితరులు పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీకీ శంఖుస్థాపన

◆ **ఖమ్మం మేయర్ పూనకొల్లు నీరజ**

(ఖమ్మం కార్పోరేషన్-విజయం న్యూస్): రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 12 వ డివిజన్ లకారం ట్యాంక్బండ్ ఎదురుగా గొల్లగూడెం రోడ్డు నందు సి సి సైడ్ డ్రై నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.డివిజన్లలో జరుగుతున్న సిసి సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు.
అనంతరం15 వ డివిజన్ అల్లిపురం నందు వైకుంఠధామం నిర్మాణ పనులను వీక్షించి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా వైకుంఠ ధామాలను ఖమ్మం నగర నలుమూలల తీర్చిదిద్దుతున్న రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగర ప్రజలు

ఎప్పుడు రుణపడి ఉంటారని అన్నారు.
ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు చిరుమామిళ్ళ. లక్ష్మి నాగేశ్వరరావు, రావూరి కరుణ సైదుబాబు.డీఈ ధరణికుమార్, ఏఈ సతీష్. టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోళ్ళపాడు కెనాల్ కాల్వ పనులను
త్వరగా పూర్తి చేయాలి

◆ **సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు**

(ఖమ్మం-విజయం న్యూస్): గోళ్ళపాడు కెనాల్ కాల్వపనులను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయ

కులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం 3 టౌన్ కమిటీ సమావేశంలో ఎస్కే హిమాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం త్రీ టౌన్ లో గోళ్ళపాడు కెనాల్ కాలువ మీద ఉన్న ఇళ్ళను తొలగించి సుమారు రెండు సంవత్సరాలు అవుతుంది అప్పటినుండి కాలువలు తీసి నారు కానీ నిర్మాణ పనులు జరగడం లేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది అధికారులు చేసిన పనే చేస్తా ఉన్నారు ఒక ప్లానింగ్ లేకుండా తీసిన కాలువలను తీస్తున్నారు. కట్టిన నిర్మాణాలను పడగొడుతున్నారు శాశ్వత కట్టడాలు కట్టకుండా నిర్మాణాలను పడగొడుతున్నారు కడుతున్నారు వాటి వలన పనులు జాప్యం జరుగుతా ఉన్నాయి. ఆ పనులు జాప్యం జరగడం వలన రోడ్లన్నీ ఎక్కడికక్కడ గుంతలు తీసి ఉంచారు వాటి పనులు త్వర గా పూర్తి చేయకుండా ఆలస్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రజలు వాటి వలన నానా ఇబ్బందులు పడుతున్నారు టూ వీలర్స్ గాని నడవడానికి గాని వీలు లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు అంతేకాకుండా చిన్న వర్షం వచ్చిన ఆ కాలవొపొంగిపొర్లి ఇండ్లలోకి నీరు చేరుతా ఉన్నాయి వాటి వలన డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి మలేరియా జ్వరాలు వస్తున్నాయి ప్రజలు జ్వరాలతోటి నానా యాతన పడుతున్నారు కావున వెంటనే సుందరయ్య నగర్ లో గొల్లపాడు కెనాల్ కాల్వ పై పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, ఎస్ కే సైదులు, వజినేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, తుషాకుల లింగయ్య,31 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, శీలం వీరబాబు, సిపిఎం ఖమ్మం 3 టౌన్ నాయకులు పాశం సత్యనారాయణ, గబ్బెటి పుల్లయ్య, వేల్పుల నాగేశ్వరరావు, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, పోతురాజు జార్జి, ఎస్కే కాసిం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి ఫైయాష్ బ్రిక్స్
మెయిన్ రోడ్, ఏన్కూరు. ఖమ్మం జిల్లా.
సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ లీజుకు ఇవ్వబడును.
కావలసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు కాల్ చేయగలరు.
9705882841, 9441978638

భారత్ జోడో పాదయాత్రను జయప్రదం చేయండి

భారత్ జోడో యాత్ర తెలంగాణలో 27న గురువారం ఉ. 6:30 నిమిషాలకు తిరిగి ప్రారంభం అవుతుంది

భారీగా తరలిరావాలని పిలుపు

విలేకర్ల సమావేశంలో పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్

ఖమ్మం, అక్టోబర్ 26(విజయం న్యూస్): భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు , ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు, పెరుగుతున్న నిత్యావసర, జీడీపీ ధరలతో దేశం జీవన వ్యవస్థను కాపాడేందుకు నిరుద్యోగుల కోసం, మహిళల కోసం మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం తెలంగాణాలోకి ప్రవేశించింది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగుతున్న ఈ యాత్రలో.. ఐదో రాష్ట్రం తెలంగాణ. అంతేకాదు.. భారత్ జోడో యాత్ర తెలంగాణలోనే 1500 కిలోమీటర్ల మైలురాయిని దాటానుందని పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం రాయచూర్..నుంచి ఈ నెల 23న తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ నియోజకవర్గంలో ప్రవేశించడం జరిగిందన్నారు. లక్షలాది మంది జనం హాజరైయ్యారని, హాజరైన అందరికి ధన్యవాదములు తెలిపారు. భారత్ జోడో యాత్ర 16 రోజులపాటు తెలంగాణలో సాగనుంది. రాహుల్ గాంధీ 19 అసెంబ్లీ, 7 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా మొత్తం 375 కిలోమీటర్లు నడుస్తారు. నవంబర్ 7న మహారాష్ట్రలోకి ప్రవేశిస్తారు. తెలంగాణలో పాదయాత్రలో భాగంగా పలు ప్రాంతాల్లో మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. రోజుకు సగటున 20 నుంచి 25 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర ఉంటుంది. రాహుల్ యాత్ర హైదరాబాద్ మీదుగా వెళుతుంది. బోయిన్‌పల్లిలో నైట్ హాల్ట్ ఉంటారు.

నెక్లెస్ రోడ్‌లో సభ ఏర్పాటు చేశారు.
రాహుల్ పాదయాత్రలో అతిపెద్ద నగరం హైదరాబాద్ కావడం విశేషం. హైదరాబాద్‌లోని ఆరాంఘర్, చార్మినార్, మోజాంజాహి మార్కెట్, గాంధీ భవన్, నాంపల్లి దర్గా, విజయనగర్ కాలనీ, పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, పటాన్‌చెరు మీదుగా రాహుల్ యాత్ర సాగుతుంది. ఈ యాత్రలో భాగంగా.. విద్యావంతులు, పలు సంఘాల నాయకులు, కుల పెద్దలు, క్రీడా, వ్యాపార, సినిమా రంగాలకు చెందిన ప్రముఖులతో రాహుల్ గాంధీ గారు మాట్లాడనున్నారు అచ్చేదిన్ అనే నినాదంతో అనేక అబద్ధపు హామీలను ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం ఏర్పాటు చేశాయని కానీ ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయింది ఆర్థిక అసమానతలు పెరిగిపోయి దేశ ప్రజలు క్షేత్రస్థాయిలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సకల భారతీయులను ఏకం చేయుటకు ఈనెల 27న నుంచి వచ్చే నెల 7 వరకు తెలంగాణ లో పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు.ఈ పాదయాత్ర కు ఖమ్మం నగరం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొంటున్నామని అన్నారు రాహుల్ గాంధీ పాదయాత్ర ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సంబంధించిన పాదయాత్ర కాదని ప్రజల్లో జాతీయ భావం ఏర్పాటు చేసి పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులు, మానవతావాదులు, సామాజిక స్పృహ కలిగిన ప్రతి భారతీయుడు స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థి, యువజన, మహిళ, ప్రజా సంఘాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల వద్దకు విరివిగా తీసుకెళ్లాలని కార్యకర్తలను మరియు ప్రతి కార్మికుల్ని కోదారు. దుబ్బల సౌజన్య మాట్లాడుతూ మహిళలు సాధికారత పొందాలంటే కాంగ్రెస్ పార్టీ శరణమని రాహుల్ గాంధీ గారు చేపట్టిన జోడోబాదయాత్రను మహిళలందరూ విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పోరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం మండల నాయకులు కరుణాకర్ రెడ్డి ఐఎన్టీయుసీ నాయకులు సీతారాములు నాయక్, మైనార్టీ నాయకులు అబ్బాస్ బేగ్,యువజన నాయకులు యశ్వంత్ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ బిహెచ్ రబ్బాని తదితరులు హాజరైయ్యారు.

శరణు ఘోషతో... మార్మోగుతున్న మణుగూరు..

- **కార్తీకమాసం సందర్భంగా దీక్షలు చేపట్టిన భక్తులు**

మణుగూరు అక్టోబర్ 26 (విజయం న్యూస్): అయ్యప్పస్వామి శరణు ఘోషతో..మణుగూరు మార్మోగుతోంది. కార్తీక మాస ప్రారంభ శుభ సందర్భంగా మణుగూరు మండల వ్యాప్తంగా సుమారు ఐదు వందల మంది వివిధ దీక్షలు చేపట్టారు. పైలట్ కాలనీ లో గల శ్రీ కాళీమాత ఆలయం నందు ఆలయ అర్చకులు పండిట్ ఉప్పల సత్యనారాయణ శాస్త్రి చే బుధవారం సుమారు 100 మంది భక్తులు అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉప్పల సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా మాలధారణ చేయడం జరుగుతుందని అలాగే కార్తీక మాస ప్రారంభం రోజు నుండి 41 రోజుల పాటు గత 21 సంవత్సరాలుగా నిత్య అన్నదాన కార్యక్రమం భక్తులకు చేయడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా మణుగూరు మండలంలో శివ దీక్షలు, భవానీ దీక్షలు కూడా స్వీకరించారు.అయ్యప్ప మాలధారణ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గురుస్వామి, పొనగంటి కృష్ణ ,బేతంచర్ల వెంకటేశ్వర్లు,మ్మూర్తి,సత్యం, మెడికల్ షాప్ శ్రీను, చామంచల కృష్ణ, బాబి, ఎల్లారావు, ఫర్నిచర్ షాప్ మధు, మరియు అయ్యప్ప మాలధారణ దారులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనలో ముందుంటాం...

- **డి.ఎస్.పి రాఘవేంద్రరావు**
- **సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...**

మణుగూరు అక్టోబర్ 26 (విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌జి ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి పూల మార్కెట్ వరకు బుధవారం భారీ బైక్ ర్యాలీ

నిర్వహించడం జరిగిందని మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల ఆశయసాధనలో ముందుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు సహకరించినారన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారిలో మణుగూరు సిఐ ముత్యం రమేష్, ఎస్సై ఇమ్మడి రాజ్ కుమార్,బట్టా పురుషోత్తం, బయ్యారం ఎస్సై టివిఆర్ సూరి, అశ్వాపురం ఎస్ఐ సముద్రాల జితేందర్, మణుగూరు పోలీస్ సిబ్బంది అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులు మణుగూరు అడ్వకేట్స్ పట్టణ ప్రముఖులు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసామన్నారు.

అభిపుర భూములపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌నీ ఆశ్రయించిన బీ.ఎస్.ఎస్.ఎమ్

సత్తుపల్లి అక్టోబర్ 26(విజయం -న్యూస్): సత్తుపల్లి మండల పరిధిలోని అభిపుర గ్రామం, చంద్రయ పాలెం పాత అసైండ్మెంట్ పట్టా భూములను

కొందరు ఆక్రమించుకొని కౌలు పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని,సర్వే నంబర్ 361,342,359లో గల 400 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని,దీని మీద అధికారులకు మొర పెట్టుకున్నా స్పందిం చటం లేదని బీ.ఎస్.ఎస్.ఎమ్ సత్తుపల్లి మండల అధ్యక్షులు కూరం మహేందర్,గీగ సురేష్ బుధవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

కల్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీ.పీ.విష్ణు ఎస్.వారియర్

కల్లూరు అక్టోబర్ 26(విజయం -న్యూస్): కల్లూరు పోలీస్? స్టేషన్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అకస్మికంగా సందర్శించారు.స్టేషన్? నిర్వహణ,పోలీసుల పనితీరు, రికార్డులను,కేసుల

వివరాలు,తనిఖీ చేశారు. శాంతి భద్రతల అంశలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత శాఖలతో సంప్రదించి, దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ప్రధానంగా విధినిర్వహణలో రాణించడంతో పాటు,ప్రజ లకు మరింత మెరుగైన సేవలందించించేందు కు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధా నంపై,సిబ్బంది మరింత దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్ట పరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని తెలిపారు.

పెట్రోల్ బంక్‌లో పట్టపగలే దొంగతనం

అశ్వారావుపేట అక్టోబరు26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలం,మందలపల్లిలో ఒక పెట్రోల్ బంక్ లో

ఘరానా దొంగతనం జరిగింది.యజమాన్యం విశాల్ అందించిన వివరాలు ప్రకారం ఓ గుర్తు తెలియని వ్యక్తి దమ్మపేట మండలం, మందలపల్లిలో గల కనకదుర్గ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వద్దకు ఉదయం 11గం.. సమయంలో వచ్చి,తనకు జె.సి.బిలు ఉన్నాయంటూ, వాటికి డీజిల్ కొట్టాలని,కోరాడని పెట్రోల్ బంక్ కు వచ్చిన ఒక వ్యక్తిని వాహనాలు ఏవి అని అడుగగా వాహనాలు వెనుక వస్తున్నాయంటూ, బంక్ సిబ్బందికి చెప్పాడని, పెద్ద కష్టమరని తాముఆఫీస్ రూమ్‌లో ఆ వ్యక్తిని కూర్చోబెట్టామని తెలిపారు., బంక్ సిబ్బంది పనిలొ పడి, తరువాత 2 నిమిషాలకు వచ్చి చూడగా సదరు వ్యక్తి కనబడలేదని,మరల వస్తాడేమో అనుకొన్నామని,తీరా 3 గం,,సమయంలో ఆఫీస్ రూమ్‌లో సుమారు రెండు లక్షల క్యాష్ కనబడలేదని,అనుమానం వచ్చిందన్నారు. సి.సి ఫుటేజ్ చూస్తే ,దొంగతనం చేస్తున్న విజువల్స్ ఉన్నాయని,తాము మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.,దమ్మపేట పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

యువత అభివృద్ధి,సంక్షేమంపై విస్తృత ప్రచారం కల్పించాలి

అశ్వాపురం, అక్టోబర్ 26(విజయం న్యూస్): మండల వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై యువత విస్తృతంగా ప్రచారం కల్పించాలని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మట్టపల్లి సాగర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ

కార్యాలయం నందు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువజన విభాగం ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉత్సాహవంతులైన ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన విస్తృత ప్రచారం కల్పిస్తూ ముందుకెళ్లాలని, మండలంలో 20 మంది యువతతో కమిటీ ఏర్పాటుచేసి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఏర్పాటయ్యే యువజన కమిటీల పనితీరు పర్యవేక్షణ భాధ్యతలను అప్పగించాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమం పై మూడు దశల్లో ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి యువజన విభాగం ఆధ్వర్యంలో గడప గడపకు ప్రభుత్వ పథకాలపై యువజన విభాగం ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమం లో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, నియోజకవర్గ యూత్ అధికార ప్రతినిధి మామిళ్ల రాము, నియోజక వర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు లంకెల రమేష్, మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, నాయకులు కాల్వ భాస్కర్, మేకల సంసోన్, జూపల్లి కిరణ్, దాసరి దాసు, లోహిత్ యాదవ్, డేవిడ్, కరకపల్లీ రాజు,మర్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఏన్కూరు, అక్టోబర్ 26(విజయం న్యూస్): వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏన్కూరు మండల కమిటీ సభ్యులు

పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటుకల లెనిన్ మాట్లాడుతూ డిసెంబర్ 5 నుండి 7 వరకు ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్నా, వారికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కూలి బంధు పథకాన్ని అమలు చేయాలని, చనిపోయిన కూలీకి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, 57 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పిన్నరై విజయన్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రేగళ్ల తిరుమలరావు, పూనం కృష్ణ, దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, వెంకటేశ్వరరావు, పాపగంటి నాగార్జున, గరుడేపల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

అశ్వాపురం, అక్టోబర్ 26(విజయం న్యూస్): పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ఎస్సై సముద్రాల జితేందర్ అన్నారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా మణుగూరు పట్టణంలో బుధవారం పోలీస్ శాఖ తలపెట్టిన బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు అశ్వాపురం ఎస్ఐలు సముద్రాల జితేందర్, నాగుల్ మీరా ఆధ్వర్యంలో మండల యువత పెద్దయెత్తున స్వచ్ఛందంగా బైక్ ర్యాలీకి తరలి వెళ్లారు. ఎస్సై సముద్రాల జితేందర్ మణుగూరు వెళ్లేందుకు అశ్వాపురం పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం పోలీస్ సిబ్బంది, యువకులు గద్దల రామకృష్ణ, ఎస్కె నయీమ్, ఇసంపల్లి కృష్ణ, జూపల్లి కిరణ్, పోడియం అనిల్ కుమార్, తదితరులు తరలివెళ్లారు.

దశ దిన ఖర్మకు హాజరైన మణుగూరు జడ్.పి.టి.సి, ఎంపిటిసి.

అశ్వాపురం అక్టోబర్ 26 (విజయం న్యూస్): బుధవారం అశ్వాపురం ఎస్ కే టీ ఫంక్షన్ హాల్లో జరిగిన కందుల. సత్యనారాయణ దశ దిన కర్మ కు హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన జడ్. పి. టి. సి ల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోషం. నరసింహారావు, ఎం పి టి సి ల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు మణుగూరు పి ఏ సి ఎస్ అధ్యక్షులు కుర్రి. నాగేశ్వరావు, మణుగూరు మండల బి. ఆర్. యస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, మణుగూరు బి ఆర్ యస్ పట్టణ నాయకులు రామసాని. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లెల మడుగు శ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో త్వరలో ధ్వజస్తంభ ప్రతిష్ట

అశ్వాపురం అక్టోబర్ 26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెమడుగు గ్రామపంచాయతీలో ఉన్న శ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో త్వరలో ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రారంభోత్సవానికి మల్లూరు నరసింహ స్వామి దేవాలయం వ్యవస్థాపకుడు రాఘవాచారి ఈరోజు మల్లూరు నర్సంస్వామి దేవాలయం కలిసి ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఆహ్వానించడం జరిగింది. సామాజిక కార్యకర్త కర్నె రవి ఆహ్వానం మేరకు ధ్వజస్తంభం ప్రతిష్ట చేయడానికి వస్తాను అని చెప్పారు. ధ్వజస్తంభం ప్రతిష్ట ఏర్పాటుకు కావాల్సిన ఏర్పాట్లు సన్నాహాలు చేస్తున్నట్లు శ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం సోసైటి సభ్యులు కమటం భాస్కర్ తెలియజేశారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాకాధికారి ఆకస్మిక తనిఖీ

బూర్గంపహాడ్, అక్టోబర్ 26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసేన భద్రాద్రి

జిల్లా విద్యాశాకాధికారి (డి.ఈ. ఓ) సొమశేకర శర్మ.ఈ తరుణంలో 10వ తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క పాఠ్యపుస్తకాలను పరిశీలించి విద్యార్థులను ఒక్కొక్కరిని బోర్డ్ పై రాపిస్తు వారికి గణితంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విద్యా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు డి.ఈ.ఓ. బృందం కొర్దినేటర్‌లు ఎన్.సతీష్, సైదులు,సి.సి సునీల్, పాఠశాల ప్రధానోధ్యాయులు జాన్సన్, పాఠశాల ఉపాధ్యయిని, ఉపాధ్యయులు పాఠశాల సిబ్బంది ఉన్నారు.

బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకి ఆహ్వానం...

బూర్గంపహాడ్, అక్టోబర్ 26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జక్కం పెద్ద బుచ్చయ్య మెమోరియల్ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గెస్ట్ ప్యాకల్టీ పోస్టు కొరకు దరఖాస్తు కొరనైనది .ఈ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు ఎం.ఏ ఇంగ్లీష్ పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండవలెను. దరఖాస్తు చేసే అభ్యర్థులు తమ పదవ తరగతి పాసైన సర్టిఫికెట్ నుండి,పీజీ పాసైన సర్టిఫికెట్ వరకు గెజిటెడ్ అటాస్టడ్ చేసిన 2 సెట్స్ ను 30/10/2022 సాయంత్రం 3గంటల వరకు కళాశాల ఆఫీసు నందు అప్లై చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా ఓ ప్రకటనలో తెలియ చేశారు.



ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

స్వయంగా గ్రామాల్లో తిరుగుతు ప్రజలకి అవగాహనా కలిపించిన తహసిల్దార్ భగవాన్ రెడ్డి

బూర్గంపహాడ్,అక్టోబర్ 26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలో గల పలు గ్రామాల్లో స్వయంగా తహసిల్దార్ భగవాన్ రెడ్డి తిరుగుతు ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం తప్పని సరి ప్రజలకి తెలియజేస్తున్నారు.ఓటర్ ఐడికీ ఆధార్ నెంబర్ లింక్ చేయకపోతే మీ విలువైన ఓటు కోల్పోవడమే కాక జనాభా లెక్కలలో మీ పేర్లు నమోదు కావని రేషన్ బియ్యం,పలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కారనీ కావునా ఆధార్ లింక్

చేయించుకొని వారు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆర్.ఐ అక్బర్, వి.ఆర్.ఏ. లు ముత్యం, శ్రీను,నాగేశ్వరావు,సారపాకలో ప్రత్యేక రెవెన్యు బృందం ఉన్నారు.